మొక్కల్లో రసాయనిక సమన్వయం

1. మొక్కల్లో ఆక్సిన్‌లు తయారయ్యే స్థలం_____.
2. పరిసరాల్లో కలిగే మార్పులకు ఒక జీవి అనుక్రియ చూపే లక్షణాన్ని_____అంటారు.
3. పెరుగుదల అనేది ఒక జీవిలో_____గా ఉంటుంది.
4. మొక్కల్లో పెరుగుదల పదార్థాలుంటాయని మొదటిసారిగా ప్రతిపాదించినవారు_____.
5. వేరులో పెరిగే భాగం దాని_____భాగం.
6. _____అనే రసాయన యౌగికాన్ని సాధారణంగా ఆక్సిన్ అని అంటారు.
7. ఆక్సిన్‌లు వేళ్ల_____ను ప్రోత్సహిస్తాయి.
8. కాండం, వేళ్ల పెరుగుదల, అవి పొడుగవటం, ఫలాలు పెద్దవిగా అవడంలో _____ సహాయపడతాయి.
9. ద్విదళ బీజ కలుపు మొక్కలను నాశనం చేసే రసాయనం పేరు _____.
10. మొక్కల్లో కొన మొగ్గ తుంచితే _____ పెరుగుతాయి.
11. కొనమొగ్గ పార్శ్వపు మొగ్గలను అదుపు చేయడాన్ని _____ అంటారు.
12. మొక్కల్లో కాంతి అనువర్తనం, గురుత్వానువర్తన చలనాలను ప్రేరేపించే హార్మోన్ _____.
13. అంటు కొమ్మలలో వేళ్లను ఉత్పత్తి చేసే కృత్రిమ ఆక్సిన్‌లు_____.
14. కాండంలో_____భాగాన్ని జిబ్బరెల్లిన్లు ప్రత్యేకంగా పెద్దవిగా చేస్తాయి.
15. అనిషేక ఫలాలు అంటే_____ ఫలాలు.
16. _____అనే శిలీంధ్రపు వర్ధనం నుంచి మొదటిసారిగా జిబ్బరెల్లిన్‌ను వేరు చేశారు.
17. _____అనే శిలీంధ్రం వరి మొక్కల్లో తెలివి తక్కువ మొలక వ్యాధిని కలుగజేస్తుంది.
18. పొట్టిగా ఉండే బఠాణీ మొక్కలకు _____ వాడినప్పుడు అవి పొడవుగా పెరుగుతాయి.
19. ఆపిల్, పియర్ వంటి ఫలాలను అనిషేక ఫలాలుగా మార్చే హార్మోన్_____.
20. ప్రత్యేకంగా కణవిభజనను ప్రోత్సహించే హార్మోన్ _____.
21. ఆకుల వయోవృద్ధిని ఆలస్యం చేసే గుణం గల హార్మోన్ _____.
22. క్యాబేజీ, స్పినాక్ వంటి ఆకు కూరల పంటలను త్వరగా ముదిరిపోకుండా తాజాగా ఉంచే హార్మోన్ _____.
23. ఆకురాల్చుటకు కారణమయ్యే హార్మోన్ _____.
24. మొగ్గలు, దుంపలు, విత్తనాల సుప్తావస్థను ప్రోత్సహించే హార్మోన్_____.
25. మొక్కల నుంచి ఆకులు, పుష్పాలు, కాయలు రాలిపోవటాన్ని ప్రోత్సహించే హార్మోన్_____.
26. మొక్క ప్రధాన భాగానికి ఆకు లేక పుష్పం లేక ఫలం మధ్య వేరుపరచే పొరను _____అంటారు.
27. అనావృష్టి పరిస్థితుల్లో _____మొక్కల నుంచి పత్ర రంధ్రాలు మూయించి నీటి నష్టాన్ని

ఆపుతుంది.

28. ఫలాలు ముందుగా పక్వానికి వచ్చేందుకు _____ రసాయనం సహకరిస్తుంది.
29. కాండాన్ని అడ్డంగా పెరిగేటట్లు ప్రేరేపించే హార్మోన్ _____.
30. వాయువుల మార్పిడి, ఆకు నుంచి ఆవిరి రూపంలో బయటకు పోయే నీటిని నియంత్రించేవి _____.

జవాబులు

1. విభాజ్యక కణజాలం; 2. క్షోభ్యత; 3. శాశ్వతం; 4. చార్లెస్ డార్విన్; 5. కొన కింద;6. ఐఏఏ(ఇండోల్ ఎసి టిక్ ఆమ్లం); 7. పెరుగుదల; 8. ఆక్సిన్‌లు; 9. 2,4–డి (2,4– డైక్లోరోఫినాక్సి ఎసిటిక్ ఆమ్లం); 10. పార్శ్వపు కొమ్మలు; 11. అగ్రాధిక్యత; 12.ఆక్సిన్‌లు; 13. ఎన్ఏఏ (నాప్తలీన్ ఎసిటిక్ ఆమ్లం), ఐబీఏ (ఇండోల్ బ్యూటరిక్ ఆమ్లం); 14.కణపునడిమి; 15. విత్తనాలు లేని ఫలాలు; 16. జిబ్బరెల్లా ప్యూజికొరై; 17. జిబ్బరెల్లా ప్యూజికొరై; 18. జిబ్బరెల్లిన్; 19. జిబ్బరెల్లిన్; 20. సైటోకైనిన్; 21. సైటోకైనిన్; 22. సైటోకైనిన్; 23. అబ్‌సైసిక్ ఆమ్లం; 24. అబ్‌సైసిక్ ఆమ్లం; 25. అబ్‌సైసిక్ ఆమ్లం; 26. అబ్‌సిసన్ పొర; 27. ఏబీఏ (అబ్‌సైసిక్ ఆమ్లం); 28. ఇథైలిన్; 29. ఇథైలిన్; 30. పత్ర రంధ్రాలు.